# సత్సంకల్పములు శాశ్వతములు

**విద్యార్థులారా!**

శరీరము మనస్సు ఆత్మల కలయికే మానవత్వము. ఇదియే మానవునియొక్క స్వభావమును తీర్చిదిద్దునది. తీర్చిదిద్దటమే కాక మానవుని స్వభావమును నిర్ణయించి అతనిని ఉన్నతస్థాయికి గొనిపోవునది కూడను ఈ మూడే. కర్మలు ఆచరించునది దేహము. తెలుసుకొనునది మనస్సు. ఉన్నది ఆత్మ. ఈ ఆత్మయే మానవునియందున్న దైవత్వము. చేయుట, తెలుసుకొనుట, ఉండుట అని త్రిశక్తులయొక్క అభివ్యక్తమే మానవత్వము. ఇదియే మానవుని పరిపూర్ణ మానవునిగా రూపొందింపచేయుచున్నది. దీనినే ఆధ్యాత్మిక పరిభాషయందు క్రియాశక్తి, ఇచ్ఛాశక్తి, జ్ఞానశక్తి అని పిలువబడుతూ వచ్చింది. ఇచ్ఛాశక్తియే లేకుండిన క్రియాశక్తి సంభవించదు. జ్ఞానశక్తియే లేకుండిన ఇచ్ఛాశక్తి రూపొందదు. ఏతావాతా క్రియాశక్తి, ఇచ్ఛాశక్తి, జ్ఞానశక్తి ఒకదానికొకటి ఆశ్రయించి అన్యోన్య ఆశ్రయములై అభివృద్ధి గాంచుచున్నవి. ఇవి అవినాభావ సంబంధము, అన్యోన్య ఆశ్రయము. ఈ క్రియాశక్తి ఇచ్ఛాశక్తి జ్ఞానశక్తి మూడింటిలో ఏ ఒక్కటి లోపించినా పరిపూర్ణతను మానవుడు అందుకోలేడు.

మనము ప్రపంచములో అనేక పదములు ఉపయోగపెడుతున్నాము. ప్రతి వాక్యమునకు గ్రామరు లోపల కర్త కర్మ క్రియ అని మూడు చేరి ఉంటున్నాయి. ఒక చిన్న ఉదాహరణము. రాములు కుక్కను కొట్టెను. ఈ మూడింటి ఏకత్వము చేతనే వాక్యము పరిపూర్ణమవుతుంది. అట్లుకాక రాములు కొట్టెను అంటే దేనిని అనే ప్రశ్న వస్తుంది. అట్లుకాక రాములు కుక్కను అంటే ఏమి చేసినాడు అనే ప్రశ్న వస్తుంది. అట్లుకాకుండా రాములు అంటే ఏమి చేశాడని ప్రశ్న వస్తుంది. ఒకదానికొకటి సంబంధము లేకుండా ఉంటుంది. కొట్టెను కుక్కను అంటే ఎవరు అని ప్రశ్న వస్తుంది. ఏ పదము ఇందులో లోపించినప్పటికి వాక్యము పూర్తికాదు. కనుక కర్త కర్మ క్రియ ఈ మూడు ఉండే తీరాలి. కనుక ప్రతి మానవునియందు ఈ క్రియాశక్తి,

sri sathyasaivachanamrutam

ఇచ్ఛాశక్తి, జ్ఞానశక్తి లేకుండిన మానవత్వము పరిపూర్ణము కానేరదు. ఇచ్ఛాశక్తి అనేది వజ్రశరీరము వంటిది. జ్ఞానశక్తి, క్రియాశక్తి, మేధాశక్తి, వాక్‌శక్తి సంకల్పశక్తి సర్వశక్తులు ఇచ్ఛాశక్తి నుండియే ఆవిర్భవించుచున్నవి. అయితే ఈ మనస్సు వజ్ర సంకల్పములతో కూడినది. మనిషి మరణించినప్పటికిని సంకల్పము మాత్రము మరణించదు. ఇది చిరంజీవి స్వరూపమును ధరించి ఉంటుంది. ఇట్టి మనస్సునకు ఆధ్యాత్మికములో అత్యంత ఉన్నత స్థానమునందించారు.

అయితే మనస్సును సైన్సువారు ఇంకొక రీతిగా పోల్చుకుంటూ వచ్చారు. కెమికల్ అండ్ బైలాజికల్ కాంపోజిషన్ అని దీనిని ఉపయోగపెడుతూ ఉంటారు. అయితే ఇది సరియైనదికాదు. కెమికల్ అండ్ బైలాజికల్ కాంబినేషన్ బాడీ కాని మైండ్ కాదు. ఇప్పుడు బాడీని మనము విచారణ చేద్దాము. ఈ బాడీలోపల ఏమి కెమికల్స్ చేరి ఉంటున్నాయి. ఇందులో రెండు ఇంచిలు ప్రమాణముగల నాలుగు nails ఇనుము ఉంటున్నాది. ఆరు పెనిసిల్స్‌లోని లెడ్ ఉంటున్నాది. ఐదు లక్స్‌సోప్‌లు చేరి ఉంటున్నాది. ఒక బకెట్ వాటర్. ఇంక 900 match sticks లో ఉన్న మందు పాస్ఫర్, సల్ఫర్‌కూడా ఉంటుండాది. ఈ పదార్థముల చేరిక చేత ఈ దేహము ఏర్పడుతున్నాది. కనుక కెమికల్ అండ్ బైలాజికల్ కాంబినేషన్ స్వరూపము దేహముగాని మనస్సు గాదు.

**భగవంతుని సృష్టి శక్తి మహనీయము**

ఈ బైలాజికల్ కాంపొనెంట్సు ఎలా ఉంటున్నాయి ఈ దేహములో? ఇప్పుడు మన శరీరములో బోన్ తీసుకోండి. ఈ బోన్ లోపల సున్నం ఉంటున్నాది. ఇది కేవలము కెమికల్ మాత్రమే కాదు. దీనిలో రస స్వరూపము చేరి ఉంటున్నాది. ఆ ఎముకలో ఈ రసమయమైన శక్తి లేకపోతే కుక్కలు దీనికోసం ఎందుకు ప్రాకులాడతాయి. కనుక దీంట్లో ఒక విధమైన రసమయమైన శక్తి ఉంటుండాది. అంతేకాదు కెమికల్ అనుకుంటే ఇది పెరగటానికి వీలుకాదు. కనుక దీనిలోపల బైలాజికల్ సెల్సు కూడా ఉంటున్నాయి. ఈ బైలాజికల్ సెల్సు ఉండటం వలన ఎముకలు పెరుగుతూ ఉంటున్నాయి. ఇక్కడ జీవశక్తి కూడా ఉంటున్నది. కనుక ఈ కెమికల్ అండ్ బైలాజికల్ చేరిక అని ఈ కాంబినేషన్ మైండ్‌కు తీసుకోటం చాలా పొరపాటు. ఇంతేకాకుండా ఫిజిక్సులోపల ఇంకా కొన్నికొన్ని పదములు ఉపయోగపెడుతూ ఉంటారు.

sri sathyasai vachanamrutam

ఫిజిక్సులో ఈ విచారణ knowledge of matter అంటారు. అయితే knowledge of matter అని చెప్పటంలో సంకుచితముగా ఉంటుంది. Matter ఒక physics మాత్రమే చెందినది. Knowledge of nature అంటే బాగుంటుంది. ఎందుకంటే ఇందులో Physics, Chemistry, Bio chemistry అంతా చేరి ఉంటున్నది. మానవుడు స్వార్థము, స్వప్రయోజనము నిమిత్తమై ఈ ఏకత్వముగా ఉన్న వ్యక్తులను భిన్నముగా మార్చుకుంటూ వస్తున్నాడు. ఒకడు Chemistry professor అంటారు. ఇంకొకరు bioscience professor అంటారు. ఇంకొకరు physics professor అంటారు. అయితే physics professor రసాయన శాస్త్రము తెలియదు. ఈ chemistry professorకు bio science పూర్తిగా తెలియదు. Science అనగా అన్నింటియొక్క ఏకత్వము. దీనిని devide చేయటంచేత nature లేకుండా subject మాత్రమే తెలుతున్నాది. ఈనాడు ఆధ్యాత్మికముగా ఏమికావాలంటే అన్నింటి ఏకత్వము అత్యవసరము.

ఈ దేశములో చిన్నచిన్న అభిమానములు అభివృద్ధి గావించుకోవటం చేతనే అన్నింటియందు ద్వేషము, అసూయ, దుర్భావములు అభివృద్ధి పొందుతూ వస్తున్నాయి. అన్ని దేశముల ఐక్యతను మనము ఆశించాలి. అప్పుడే దేశము బాగుపడుతుంది. శాంతి భద్రతలు అందుకోగలుగుతుంది. ఇప్పుడు చూడండి శరీరమును డాక్టర్సు అనేక రకములుగా ముక్కలు చేస్తున్నారు. కారణం ఏమిటి? తమ జీవనోపాధి నిమిత్తమై ధనమును ఆర్జించాలనే ఉద్దేశ్యముతో bones specialisation అని ఒకరు, ENT అనిఇంకొకరు కేవలం heart మాత్రమే ప్రత్యేకముగా తీసుకుంటారు. ఈ డాక్టర్సు బోన్సు తీసుకుపోతే, ఆ డాక్టరు హార్ట్ తీసుకుపోతే, ఈ డాక్టరు ముక్కు చెవులు తీసుకుపోతే మిగిలేది ఏమిటున్నాది. దేహమునకు సంబంధించిన సర్వ విషయములు గుర్తించాలి డాక్టరు అనేవాడు. అప్పుడే ఈ శరీర పరిస్థితి చక్కగా గుర్తించటానికి వీలవుతుంది. దీనికి కారణమేమనగా స్వార్థము. స్వార్థము తనయొక్క జీవనోపాధి నిమిత్తమై ఈ జీవితమును కొన్ని విభాగములు చేస్తున్నారు. కనుక ఈ విధముగా జరగటము ఏ మార్గమునందు గాని, సైన్సు నందుగాని, ఆధ్యాత్మికమునదు గాని మనము విభాగము చేయరాదు.

srisathyasaivacharamrutam

## తేది. 13-08-1989న భగవాన్ శ్రీ సత్యసాయిబాబావారి దివ్యోపన్యాసము

ఇప్పుడు సైన్సు విషయముగా మనము తీసుకున్నప్పుడు హైడ్రోజను ఆక్సిజన్, నైట్రోజన్, కార్బన్ ఈ నాలుగు ప్రతి శరీరమునందు ఉంటున్నాయి. హైడ్రోజను నుండి కార్బన్ పుడుతూ ఉండాది. ఈ కార్బన్ క్రమక్రమేణా ఉష్ణస్థితిని పురస్కరించుకొని ఇందులో నుండి ఆయిల్ ప్రారంభమవుతున్నది. అది క్రూడ్ ఆయిల్ అంటారు. ఈ క్రూడ్ ఆయిల్ పరిశుద్ధము చేసేటప్పటికి అది కిరసనాయిలుగా మారిపోతుంది. ఈ కిరసనాయిలు ఇంకా ప్యూరిఫై చేసేటప్పటికి పెట్రోలుగా మారిపోతున్నాది. పెట్రోలు ఇంకా ప్యూరిఫై చేస్తే వైట్ పెట్రోలుగా మారిపోతుండాది. ఈ విధమైనవి సృష్టించబడిన తరువాత ఒక గాస్‌కూడ బయలుదేరుతున్నాది. ఈ గ్యాస్‌లో అనేక రకములైన గ్యాసులు ఉంటున్నాయి. యిందులో టియర్ గ్యాస్, పాయిజినస్ గ్యాస్, లాఫింగ్ గ్యాస్, క్లోరోపారమ్ గ్యాస్ అని ఉంటున్నాయి. ఈ గ్యాస్ వల్ల కొంతమంది నవ్వుతారు. కొంతమంది కండ్లలో నీరు కారుతుంది. కొంతమంది మత్తులో పడిపోతారు. కొంతమందికి పాయిజన్‌గా వస్తుంది. ఇవన్నీ ఎక్కడ నుండి వస్తున్నాయి.

ఈ అన్నింటికి ఆధారము ఏమిటి? హైడ్రోజను, ఈ హైడ్రోజను చాలా శక్తివంతమైనది. ఇది సైన్సురీతిగా మనము తీసుకుంటే సూర్యుని నుండి ప్రారంభమై వస్తున్నది. సూర్యుడు తొమ్మిది కోట్ల ఎనభై లక్షల మైళ్లలో ఉంటున్నాడు. అక్కడ నుండి ఈ హైడ్రోజను వచ్చేటప్పటికి ఏకించిత్ భాగమో వచ్చి చేరుతున్నది. మధ్యలో చాలా వేస్టు అయిపోతున్నది. ఈ వచ్చిన ఈ కించిత్ శక్తికూడను ఈ జగత్తులోపల గాలిని, నీటిని, నిప్పును, శబ్దమును అన్నింటిని ఇదే ఆవిర్భవింప చేస్తూ ఉన్నది. ఈ హైడ్రోజనులో ఉండే అణువుల ప్రతిబింబమే క్రమక్రమేణా సముద్రములోని జలమును ఆవిరిగా తీసుకొనిపోతున్నది. తిరిగి వర్షముగా తిరిగి క్రిందికి పంపుతున్నది. మొక్కలను అభివృద్ధిగావించునది హైడ్రోజను. మనకు అవసరమయ్యే కూరగాయలు పండించేది హైడ్రోజనే. మానవునియందు ప్రోటీనులు ఇవన్నీ హైడ్రోజను ఫలితమే. ప్రతి ఒక్కటి కూడను దీని ప్రభావము చేతనే మనము అందుకో గలుగుతున్నాము.

కొంతకాలమునకు పూర్వము కొన్ని అడవులంతా భూమిలో నిల్చిపోయాయి (కప్పబడి పోయాయి) ఇందులో కాలక్రమేణా ఉష్ణగతిని పురస్కరించుకొని అది కార్బన్‌గా తయారౌతూ వచ్చింది. కార్బన్‌డయాక్సైడ్ అని, కార్బన్‌మోనాక్సైడ్ అని ఉన్నాయి. అయితే కార్బన్‌డయాక్సైడ్

కంటే కార్బన్‌మోనాక్సైడ్ పవర్ ఫుల్. ఇందులో కొన్ని రకములైన శక్తులు అధికముగా జేరి ప్రమాదమును కలిగిస్తూ ఉంటాయి. దేనికైనా ఒక లిమిట్ ఉంటుండాలి. దీనినే వేదాంత పరిభాషయందు నశ్రేయో నియమం వినా అన్నారు. హైడ్రోజను నుండి వచ్చేశక్తిని సద్వినియోగ పరచుకునే అవకాశము కావలసినంత ఉంది. అయితే ఈనాడు హైడ్రోజను ఎంతవరకు ఉపయోగపెడుతున్నారు. ఒక ఉదా. తీసుకుందాము. మూడు వేల యూనిట్సు ఉంటాయనుకోండి. అందులో ఈ ప్రపంచమునకంతా కూడను ఉపయోగపడేది ఒక యూనిట్ మాత్రమే. ఇంకా 2999 యూనిట్లంతా వేస్టు అయిపోతున్నాది. దీనిని అంతా సద్వినియోగము చేసుకుంటే దేశము ఎంతగానో అభివృద్ధిగావించవచ్చు. దీనిని ఉపయోగపెట్టుకునే విధానము చక్కగా విచారము చేయటము లేదు. కారణమేమనగా వీరియందు విశాల హృదయము లేదు. స్వార్థము, అంతవరకే దీనిని ఉపయోగ పెడుతూ వస్తున్నారు. ఏది కనిపెడితే మన జీవితము ఉన్నత స్థితిలో పోతుంది, ఏది కనిపెడితే ఏ స్థానము మనము పొందవచ్చును. ఏ గౌరవమును మనము అందుకోవచ్చు. ఎంత సేలరీ మనము పొందవచ్చునని ఈ ఆలోచన పోతోందిగాని దేశానికి ఈ అభివృద్ధి గావించటం చేత ఎంత ఉపయోగమవుతుంది. అనే విశాల భావము రావటంలేదు.

**సైన్స్ - ఆధ్యాత్మికము**

ఈ సైన్సుకు, ఆధ్యాత్మికమునకు చిన్న ఉదాహరణము తీసుకుందాము. spirit of love is spirituality. Split of love is science. ఈ ప్రేమను త్రుంచి వేస్తున్నాది సైన్సు. కానీ ఆధ్యాత్మికము ప్రేమను పెంచుతూ ఉంటుంది. కనుక Spirit of Love ఈ సైన్సు అభివృద్ధి గావిస్తే ఎంతైనా ఆనందమును పొందవచ్చు. ఈనాడు ప్రేమ తత్త్వమును మనము చక్కగా గుర్తించటం లేదు. అర్థం చేసుకోవటం లేదు. జీవితమునకు అన్నీకూడను అవసరమే. హైడ్రోజను, ఆక్సిజను, నైట్రోజను, కార్బన్ ఏది ఇందులో లేకపోయినప్పటికి మన జీవితము క్షీణించిపోతుంది. మనశరీరము లోపల ఎక్కడచూసినా చిన్నచిన్న భాగమునందుకూడను blood cells ఉన్నాయి. ఒక్కొక్క blood cell లోపల ఏపవర్ ఉంటున్నదో అన్ని blood cells లోపల అదే పవర్ ఉంటున్నది. అంతేకాదు ఒక cell

sri sathyasai vahanamrutam

లోపల నీరూపము అంతా ఉంటున్నది. అదే రూపము అన్ని cells లోనూ ఉంటున్నది. ఒక cell లోపల ఒక చెవి, ఒక cell లోపల ఒకముక్కు, ఒక cell లోపల ఒక నోరు అని కాదు. ఒక cell లోపల నోరు, ముక్కు, కాళ్లు, చేతులు అన్నీ చేరినట్లుగా, అన్ని cellsలో కూడా ఈ అంగాలంతా ఉన్నాయి. ఇదే సృష్టియొక్క రహస్యము. దీనిని ఎవరుకూడా సమంగా గమనించలేరు. కనిపెట్టలేకపోతున్నారు.

**చిత్రంబులు త్రైలోక్య ప**
**విత్రంబులు భవలతా లవిత్రంబులు స**
**న్మిత్రంబులు మునిజనవన**
**చైత్రంబులు విష్ణుదేవు చారిత్రంబుల్.**

భగవంతునియొక్క చిత్రములు, ఈ సృష్టియొక్క రహస్యము ఎవ్వరూకూడా సరిగా గుర్తించటానికి వీలుకాదు. కేవలం తనయొక్క శక్తి సామర్థ్యము ఎంతవరకో అంతవరకు మాత్రమే వీరు ప్రయాణం చేయగలుగుతున్నారు. ఎన్నో పక్షిజాతులంతా ఉన్నాయి. కాని ఒక్కొక్క జాతి ఒక్కొక్కస్థాయి వరకు మాత్రం ఎగురగలుగుతుంది. ఏ పక్షికి కూడా పూర్తిగా ఆకాశాన్ని ఎగరటానికి శక్తిలేదు. అదేవిధంగా మానవుని యొక్క కెపాసిటీని పురస్కరించుకొని కొంతస్థాయి వరకు పోతున్నాడు. అక్కడ నుండి క్రిందకు దిగుతున్నాడు. అయితే ఈ పరిపూర్ణమైన శక్తి ఎప్పుడు మనకు లభిస్తుంది? ఆత్మ తత్వాన్ని అర్థం చేసుకుంటే ఎన్ని శక్తులు అందులో యిమిడి ఉంటాయి.

ఇప్పుడు ప్రపంచములో ప్రతిమానవుని సమానంగా హింసించేది ఒకటి ఉంది. అదే భయము. భయములేని మానవుడు లోకములో లేనేలేడు. ఏదీ లేకపోతే చస్తాననే భయమైనా ఉంటుంది. కనుక అన్ని జీవులు కూడా భయము అనేదానితో జీవిస్తున్నాయి. ఈ భయము ఎప్పుడు పోతుంది? అభయం లభ్యమైనప్పుడే భయము పోతుంది. అభయం ఎప్పుడు లభిస్తుంది? వైరాగ్యము చేత అభయం లభిస్తుంది. కనుక వైరాగ్యమనేది ఎప్పుడు లభ్యమవుతుంది? దైవ విశ్వాసము పెరిగినప్పుడే వైరాగ్యం లభిస్తుంది. దైవము ఉన్నాడనే విశ్వాసము చేతనే సర్వభయములు నివారణ అయిపోతాయి. ఇప్పుడా విశ్వాసము అంతదృఢముగా లేకపోవటం చేతనే మానవుని ఒక దయ్యంలా వెంటాడుతూ వస్తున్నది భయం.

sri sathyasaivachanamrutam

ఈ భయం ఎలాంటిది మానవునికి తెలుసునా? తన షాడో తను ఎక్కడికి పోయిన ఎలా వెంట వస్తుందో, ఈ భయం అనేది అతనెక్కడికి వెళ్లినా వెంటనే ఉంటుంది. ఎవరికి భయము? దోషమున్నవానికే భయము. దోషము లేని వానికి భయమే ఉండదు. ఏమిటా దోషము? దైవవిశ్వాసము లేకపోవటమే పెద్ద దోషము. ఆ విశ్వాసము లేకపోవటం చేతనే ఈ భయములంతా మనను వెంటాడుతూ వస్తున్నవి. కనుక ప్రతిదానికి మనం విశాలం, విశాలం, విశాలం కావాలి. ఒకరినొకరు ఐకమత్యంగా, అన్యోన్యంగా అర్థం చేసుకొని జీవించటానికి తగిన కృషి చేయాలి.

## మానవశరీరం అద్భుత సృష్టి

మన శరీరములోపల ఈ సర్వశక్తులు కూడను అన్యోన్యముగా ఉండటం చేతనే మన జీవితము సుఖవంతముగా మన అభీష్టమును నెరవేర్చుకో గలుగుతున్నాము. ఈ లోపల వీటికి ఒకదానికొకటి ఎలాంటి సంబంధము ఉంటున్నది. అనేక పర్యాయములు మీకు చెప్పాను. కానీ ఇంకొక తూరి హెచ్చరిస్తున్నాను. కన్ను ఒక వృక్షము మీది పండును చూసింది. ఈ కన్ను చూసేటప్పటికి మనస్సు ఆ ఫలము కావాలని కోరుతుంది. కావాలని మనస్సు కోరేటప్పటికి కాళ్లు చెట్టు దగ్గరకు నడుస్తూ వస్తున్నాయి. చెట్టు దగ్గరకు పోతూనే నడుము వంగింది. వంగేటప్పటికి చేయి ఒక రాయిని పట్టుకుంది. భుజము దానిని విసిరింది. పండు క్రింద పడింది. ఈ వేళ్లు పండును ముట్టాయి. తీసుకుని నోటికి అందించింది. పండ్లు బాగా దానిని నమలాయి. అంతేగానీ తమకు ఇంకేమి హక్కులేదు. జఠరాగ్నికి పంపించాయి. ఆ జఠరాగ్ని ఏమిచేసింది. దానిని చక్కగా జీర్ణింపచేసుకొని essenceను అన్ని అంగములకు పంపించేసింది. చెట్టుమీదనున్న పండు పొట్టలోకిపోయి చేరాలంటే ఏ అంగము చేసిన పని ప్రధానమైనది. అన్ని అంగములు చేసినపని ప్రధానమైన పనే. అన్ని అంగములు ఒకదానికొకటి cooperation లేకపోయిఉంటే ఏమాత్రము ఈ పండు లోపలికి పోయిఉండేది కాదు. కనుక మనదేహములోపల ఒక అంగమునకు మరొక అంగమునకు ఎంత కోపరేషన్ ఉంటున్నాది చూడండి.

కాని అట్టి పవిత్రమైన కోపరేషన్ ఇప్పుడు ఆపరేషన్ చేస్తున్నాము. వేరువేరు చేస్తున్నాము.



srisathyasaivachanamrutam

ఈ ఐకమత్యము చేత ఎంత ఫలమునైనా మనము పొందగలము. కనుక ఈ అంగములు చేరి ఆ ఫలమును పొట్టకు అందించటముచేత పొట్టకు ఎంత విశ్వాసము. ఇవన్నీ దీనిని అందించినాయి కనుక దానిని జ్యూస్‌ను అన్ని అంగములకు అందించాలని విశాలమైన భావముతో అన్ని అంగములకు ఈ రసమును అందిస్తూ వచ్చింది. యద్భావం తద్భవతి. మన ఫీలింగ్ మంచిదిగా విశాలముగా ఉంటున్నప్పుడు మన ఫలితము కూడను విశాలముగానే ఉంటుంది. ఈ విధముగా ఒకరికొకరు చేరి ఉండటంచేత ఎంత ఫలితమునైనా మనము సాధించవచ్చు.

మన భారతదేశములో జనాభా ఇప్పుడు ఇంచుమించు 83 కోట్లు అయింది. జపాన్ లోపల జనాభా చూస్తామంటే 13 కోట్లు మాత్రమే. ఆ దేశము చూస్తామంటే మన భారతదేశముయొక్క 20 మైళ్ల విలువ తీసుకుంటే జపాన్‌లో 1 మైలు. జనాభా చూస్తే చాలా తక్కువ. దేశము చూస్తే చాలా చిన్నది. మన జనాభా ఎక్కువ. దేశము పెద్దది. కానీ ఐకమత్యము జపాన్‌లో ఉన్నట్టు భారతదేశములో లేదు. కారణమేమనగా ఇక్కడ వ్యాపార రంగములో మనము ప్రవేశిస్తాము. ఆనాడు ప్రభుత్వము అన్యోన్యముతో కలసిమెలసి పనిచేసేది. ఇప్పుడు కూడను జపాన్ గవర్నమెంటు పరిపూర్ణముగా నమ్ముతారు. ఈ business people కూడను గవర్నమెంటును బాగా నమ్ముతుంది. మన భారతదేశములో అవి రెండూ లేవు. గవర్నమెంటు బిజినెస్ చేసే వారిని నమ్మదు. బిజినెస్ చేసేవారు గవర్నమెంటును నమ్మరు. ఈ నమ్మకము చెదిరిపోవటం చేతనే వ్యాపారము చాలా కష్టముగా జరుగుచున్నది. కనుక ఒకరిపైన ఒకరికి విశ్వాసము అవసరము. అప్పుడే ఈ వ్యాపారము చక్కని అభివృద్ధి గాంచుతుంది. మనము విశ్వాసమును ఎక్కువ అభివృద్ధి చేసుకోవాలి. ఇంకొకటి. మన భారతదేశమునకు జపాన్‌కు ఉన్న వ్యత్యాసము బిజినెస్‌లో చూచుకోవాలి.

భారతదేశములో ఏదైనా బిజినెస్ నష్టముతో జరుగుతూ ఉన్నదనేటప్పటికి ఇక్కడ దానిని మూసివేస్తారు. గవర్నమెంటు దానియొక్క విషయము గమనించదు. ఈ కంపెనీలోపల ఎక్కువ లాభం వచ్చిందంటే దానిపైన పడతారు. వీరు, ఎంతవచ్చింది. ఎంత Income tax ఇంక వానిపైన పీల్చి పిప్పి చేస్తారు. ఈ ప్రాఫిట్ ఎక్కువగా వచ్చిన వారిని ప్రోత్సహించటము లేదు

sri sathyasaivachanamrutam

గవర్నమెంటు. ఈ లాస్ అయిన కంపెనీలు ఎందుకోసం లాస్ అయిందని విచారణ చేయటంలేదు. ఈ లాస్ అయిన కంపెనీలు ఎందుకోసం లాస్ అయిందని విచారణ చేయటంలేదు. దానికి ఏమికారణాలని గుర్తించి ఏద్దైనా సహాయము చేసి వానికి అప్పచెప్తే వాడు ఎంతైనా అభివృద్ధి గావించగలడు. ఆర్థికముగా సహాయము చేసి ఈ విషయములను జపాన్‌లో చాలా జాగ్రత్తగా చూసుకుంటారు. ఎందుకోసం యింత లాస్ అయింది. ఈ లాస్‌కు కారణము ఏమిటి? తప్పించటానికి తగిన కృషి చేస్తారు. ఆర్థికముగా సహాయము చేసి తిరిగి రన్ చేయటానికి తగిన ఉత్సాహ ప్రోత్సాహములను ఇస్తారు. అవి మన భారతదేశములో లేవు. దీనికి తగినట్టుగా మనమేదైనా ఫ్యాక్టరీని డెవలప్ చేయాలనుకుంటే బ్యాంక్ కేవలము గవర్నమెంటులో చేరిఉంటాయి. ప్రతిచిన్న విషయములకు గవర్నమెంటు పర్మిషన్ కావాలి. ఈ విధమైన పద్ధతి భారతదేశములో వ్యాపారమును క్షీణింప చేస్తున్నది. అక్కడ కంపెనీ మేనేజర్లు చేరి ఒక సొసైటీ పెట్టుకుంటారు. ఆ అసోసియేషన్ ఏర్పరచుకొని తద్వారా ఈ ఫ్యాక్టరీలు, గవర్నమెంటు వరకు పోనక్కరలేదు, వారివారే సమన్వయము చేసుకొని పోతుంటారు. ఈ వెలలు కూడను చాలా కంట్రోల్ లో పెడతారు. ఇక్కడ మన భారతదేశములో ఎట్లా ఉందంటే మనవ్యాపారము చాలావరకు బ్లాకులో జరుగుతూ ఉంటుంది. కారణమేమిటి? గవర్నమెంటు వీరిపైన ఎక్కువ ఇదిగా ఉండటంచేత వీరు మోసము చేయటానికి ఇంకొకరకమైన మోసమును అభివృద్ధి పరచుకుంటారు. ఒక వస్తువు మూడు వేల రూపాయలు ఉంటుంది అనుకోండి. దానికి వేయి రూపాయలు బ్లాక్ తీసుకొనేది రెండువేల రూపాయలు వైట్‌గా అమ్మేది. ముప్పైవేల రూపాయల విలువ అయితే పదివేల రూపాయలు బ్లాకు ఇరవైవేల రూపాయలు వైట్. గవర్నమెంటుకు చేరేది ఇది మాత్రమే. ఈ రకముగా యుక్తులు కుయుక్తులు చేతనే మన ఇండియా వ్యాపారము చాలావరకు కుంటుపడిపోతున్నది. కనుక వ్యాపారములో సత్యమార్గమును అనుసరించాలి.

**భారతీయ సంస్కృతి**

సోక్రటీసు ఉండేవాడు. ఆయన పరిప్రశ్న అనే దానిని ఫాలో చేసేవాడు. పరి ప్రశ్న అనగా question వేయటము, answer అందించటము, question వేయటము

srisathyasaivachanamrutam

answer చెప్పటం. ఈ విధముగా ఉండటంచేత యువకులైనవారికి చాలా ఉత్సాహము పెరుగుతూ వచ్చింది. పరిపాలకుడు ఎలాంటివాడుగా ఉండాలి? ఎలాంటి సద్గుణములు కలిగిఉండాలి? ఎలాంటి సదాచారములతో ప్రవర్తించాలి? ఎట్టి నీతినిజాయితీలతో బ్రతకాలి? ఆ రాజుకు భగవంతునిపైన ఎట్టి భక్తి ఉంటుండాది? ఈ రకమైన వాటినంతా ఎక్కువ విచారణ చేసేవాడు. భగవద్విశ్వాసము లేనివాడు రాజుగా ఏలటానికి అవకాశము లేదన్నాడు. పాపభీతి దైవప్రీతి లేకపోతే వాడు అధికారే కాదు. ఈ రకమైన పరిప్రశ్న లోపల ఎక్కువ ప్రచారము చేస్తూ రావటం చేత యువకులందరు అతని దగ్గరకే వచ్చి చేరిపోయారు. రాజుకు చాలా కోపం వచ్చింది. దేశం సంరక్షణకై యూత్ మిలట్రీలో చేరాలి కాని చేరకుండా యీ సోక్రటీస్‌తో చేరిపోతున్నారని, సోక్రటీస్‌ను చంపాలని ప్లాన్ వేశారు. మంచికి ఎప్పుడు ఇలాంటివే సంభవిస్తూ ఉంటాయి. రాజు ఆజ్ఞ రాజాజ్ఞయే. దానిని ఇంకెవ్వరు మార్చటానికి వీలుకాదు. అందువలన సోక్రటీస్ చూసుకున్నాడు. కేవలము దురదృష్టవశాత్తు ఇలాంటి రాజు తయారయ్యాడు. ఇలాంటి దుష్టుడైన రాజు చేతిలో నేను చచ్చేదానికంటే నా ప్రియమైన భక్తుల చేతిలో చావటం మేలనుకున్నాడు. మూలకారణం ఏమంటే రాజు సరియైన వాడుగా ఉంటుండాలి. మాస్టర్ సరియైనవాడుగా ఉంటుండాలి. గవర్నమెంటు సరియైనదిగా ఉంటుండాలి. ఇవన్నీ సత్యమార్గములో ప్రవేశించాలి. అప్పుడే దేశము బాగుపడుతుందని ఎక్కువ చాటుతూ వచ్చాడు. సోక్రటీస్ మొదటి శిష్యుడు ప్లాటో. ఈ ప్లాటో చాలా ఉత్తముడు. సోక్రటీస్ పవిత్రమైన భావములు ప్రపంచమునకు ఎక్కువగా చాటాలని ఆశించాడు. లోకమునకు మూడే మూడు చాలా అవసరమన్నాడు. ఒకటి truth, రెండవది beauty, beauty అంటే దేహసంబంధమైనదికాదు. నిస్వార్థమే బ్యూటీ. నిస్వార్థముగా పనిచేసేవాడు చాలా అందముగా ఉంటాడు. ఇంక మూడవది పవిత్రము. దీనినే నిశ్చయము నిర్మలము, నిస్వార్థము అని వీటిని translate చేశాడు.

తదుపరి plato శిష్యుడు ఇంకొకడు తయారౌతూ వచ్చాడు. అరిస్టాటిల్. ఈ అరిస్టాటిల్‌కు భారతీయ కల్చరుకు చాలావరకు సంబంధము ఉండేటటువంటిది. ఉపనిషత్తుల వాక్యములను తీసుకొని ప్లాటో ఈ నిశ్చయము, నిర్మలము, నిస్వార్థము అనే వానిని సత్యం శివం సుందరం అని మార్చివేశాడు. ప్రపంచములో సత్యంశివం సుందరం అత్యవసరము. ఇదే సత్యసాయి

srisathyasaivachanamrutam

జీవిత చరిత్ర సత్యం శివం సుందరం! అనగా సత్యము పలకాలి. శివం అనగా మంగళము. ఏది మంగళము, స్వార్థ రహితమే మంగళము. స్వార్థము ఉంటే అమంగళమైపోతుంది. ఇంక సుందరమ్. అభిమాన మమకారములు లేనప్పుడు సుందరముగా ఉంటాడు. మనస్సు వానిని దూరము చేయుటవే సుందరమ్. ఈ విధముగా అన్నింటియందు అరిస్టాటిల్ అభివృద్ధిగావించుతూ వచ్చాడు. ఈ రకముగా దేశము అభివృద్ధిగాంచినప్పుడే ప్రజలుకూడను దానియొక్క ఆనందమును అందుకొనగలరు అని నిర్ణయము చేసుకుంటూ వచ్చారు. ఇవన్నీ కూడను భారతదేశముయొక్క సంస్కృతిని వారు అనుసరిస్తూ వచ్చారు.

భారతీయ కల్చరు అంటే ఏమిటి? ఈ కల్చర్ అనే దానిని మొట్టమొదట పిల్లలందరు అర్థము చేసుకోవాలి. వ్యవసాయము చేసేవారిని పంటలు పండించే వారిని అగ్రికల్చరిస్ట్ అంటారు ఇంగ్లీషులో. భూమిని దున్ని దుక్కిచేసి మానవునకు అవసరమైన పంటలు పండించటమే అగ్రికల్చర్ అన్నారు. హృదయ క్షేత్రమును కల్చర్ చేయటమే ఈ భారతీయ కల్చర్. హృదయ క్షేత్రము లోపల పంటలు పండించేవాడు. ఎలాంటి పంటలు పండించాలి ప్రేమ అనే పంటను పండించాలి. దయ అనే పంటను పండించాలి. త్యాగము అనే పంటను పండించాలి. ఈ గుణములు కలిగినదే భారతీయ కల్చర్ అని చెబుతూ వచ్చారు. కనుక మనము ఈ హృదయములో పంటలు పండించే సేద్యగాళ్ళము. ఇదే మన భారతీయ కల్చర్. మంచినడత, మంచి భావము, మంచి తలంపు, మంచి వాక్కు, మంచిపని ఇవన్నీ భారతీయ కల్చర్‌యొక్క ప్రతి బింబములు. కల్చర్ అంటే పంట పండించాలి. మన హృదయమనే భూమిని సాగు చెయ్యాలి. నీ హృదయమనే భూమిలోపల సద్గుణములనే పంటలు పండించాలి. ఇలాంటి కల్చర్ కలిగిఉండటమే మానవత్వము. ఇలాంటి కల్చరును మనము అభివృద్ధి చేసుకుంటూ వస్తే ఏ వ్యాపారము లోనైనా, ఎక్కడకు వెళ్లినప్పటికి మనయొక్క feeling ఒక్కటిగానే ఉంటుంది. నీవు సమాజములో ఉండినప్పటికి నీలో సమాజము ఉండదు.

**పంచభూతములు**

దీనికి ఒక చిన్న ఉదాహరణము. ఆకాశము నుండి అన్ని భూతములు పుట్టాయి. ఆకాశము

sri sathyasai vachanamrutam

అతిసూక్ష్మమైనవి. కానీ అన్నింటికంటె భారమైనది భూమి. అతి సూక్ష్మమైనది ఆకాశము. అతి ఘనమైనది భూమి. అయితే ఈ భూమిలో ఆకాశము ఉందిగానీ ఆకాశము భూమిలో లేదు. Sky అనగా sound శబ్దము తప్ప అక్కడ అన్యము ఏమీలేదు. భూమిలోపల శబ్ద రూప స్పర్శ రస గంధములు ఐదు ఉంటున్నాయి. కనుక ఈ ఐదు భూతములు భూమిలో ఉన్నాయి గాని ఆకాశములో లేవు. అట్టి పరిశుద్ధమైన, విశాలమైన, అనంతమైన, తేలికయైన ఆకాశము ఆత్మనుండి లభించినది. కనుకనే ఆత్మతత్త్వము మరింత విశాలమైనది. ఆత్మ గుణాతీతము అన్నారు. మీ పిల్లలకు చాలామందికి అనుమానము రావచ్చును. ఆత్మ గుణాతీతము అంటే ఎట్లా అని ఏదో ఊరికే చెబుతున్నారు పదములలో వీనిని ఏవిధముగా విచారించి యోచన చేయవచ్చు. భూమి ఒక ఉదాహరణగా తీసుకుందాము. ఈ భూమిలో శబ్ద స్పర్శ రూప రస గంధములు ఐదు గుణములుంటున్నాయి. ఐదు గుణములు చేరటంచేత భారమైపోయింది. క్రింద పడిఉంటున్నాది. చాలా బరువుగా ఉంటున్నాది. క్రమక్రమేణా మనము నీళ్ల దగ్గరకు వెడదాం. ఈ నీళ్ల శబ్ద స్పర్శ రూపరసములు మాత్రమే కలిగిఉంది. గంధము లేదు. ఒక గుణము మైనస్ అయిపోయింది. ఆ నీళ్ళలో ఏ వాసన చేరుస్తే ఆ వాసన వస్తుంది గానీ సహజముగా దానికి వాసన లేదు. ఒక గుణము తగ్గింది కనుక నీళ్ళు ఒక చోటనుండి మరొకచోటకు పారటానికి ప్రయత్నిస్తుంది. ఎత్తునుండి పల్లమునకు ప్రవహిస్తుంది.

మూడవది అగ్ని. అందులో శబ్ద స్పర్శ రూపం మూడు మాత్రమే ఉన్నాయి కాని రసము, గంధము లేదు. రెండుగుణములు మైనస్ అయిపోయినాయి. రెండు గుణములు తగ్గటం చేత అగ్ని మరింత పైకి లేవటానికి ప్రారంభమైంది. లైట్ అయింది. గాలి, గాలి లోపల శబ్ద స్పర్శములు రెండే ఉంటున్నవి. రూపము లేదు. రసము లేదు, గంధము లేదు. కనుక సర్వత్ర ప్రసరించి ఉంటున్నది గాని, ఆకాశము దగ్గరకు పోయేటప్పటికి అక్కడ శబ్దము ఒక్కటే ఉంటున్నది. రూప రస స్పర్శ గంధములు లేవు. నాలుగు గుణములు తగ్గేటప్పటికి ఆకాశము విశాలముగా తేలికగా ఉంటున్నది. దానికంటె అతీతమైనది కనుక ఆత్మ అందులో శబ్దము కూడలేదు. ఏ గుణములేని దైవము ఎంత విశాలముగా ఉండవచ్చు. సర్వత్ర ఉంటున్నది. ఎక్కడ చూసినా ఉంటున్నది. కనుక ఆత్మలోపల ఏదీ లేదు. ఆత్మ అన్నింటియందు ఉన్నది. ఎట్లా? మీరు మట్టి గుంత తవ్వి చూడండి. మట్టిలో ఎక్కడా కుండలు లేవు. మట్టి మట్టిగానే

sri sathyasai vahamrutam

ఉంటుంది. ఆ మట్టి తీసికుండలు చేశాడు పాటర్. పాట్‌లో మట్టి ఉందిగాని మట్టిలో పాట్ లేదు. పాట్ కల్పన. గుణములు కల్పన. కల్పనమైన గుణములయందు భగవంతుడు ఉన్నాడుగాని భగవంతునియందు గుణములు లేవు. ఇది Spiritual.

ఈ సైంటిస్టులంతా లోకము లోపల అనేక రకములైన ఫిలాసఫీలు పట్టుకు వచ్చారు. Social philosophy. Economical phylosopy, political philosophy, Spiritual philosophy అని ఒకటి ఉంటున్నది. Physolophy అంటే ఏమిటి అర్థము. ఈ పదమురోమన్‌నుండి వచ్చింది. ఫిల్ అనగా ప్రేమ. ఒక దివ్యత్వమైనది, దివ్యత్వము నొందినది. రెండింటి ఏకత్వము చేరి ప్రేమ దివ్యత్వమైనదిగా ఉంటుండాది. దివ్యమైన ప్రేమ. ఇదే ఫిలాసఫీ. జ్ఞానము అనగా wisdom అంటారు. Wisdom. Love అదే ఫిలాసఫీ. wisdom అనే దానినే sophos అన్నారు. Sophos అనే పదము రోమన్ భాష phil sophos అనే పదములు. ఇప్పుడు బ్రిటిషు వారు philosophy అన్నారు. Knowl-edge కి జ్ఞానమునకు చాలా వ్యత్యాసము ఉంది. Knowledge కేవలము కొంత లిమిట్‌లో ఉండేటువంటిది. Knowledge worldly knowledge, bookish knowledge, superficial knowledge కానీ అది పవిత్రమైన, దివ్యమైన జ్ఞానము. దేనితో compare చేయటానికి వీలులేదు. దీనినే స్వశక్తి అన్నారు. అనగా హృదయము నుండి ఆవిర్భవించేది. Knowledge గ్రంథములనుండి బోధలనుండి, ఇతరుల నుండి తలలో చేర్చుకునేది. దీనినే అప్పుడప్పుడు చెప్తాను.

**ఏమిలేని బుఱ్ఱలోన ఏమైనను చేర్చవచ్చు**
**ఏమేమో నిండియున్న తలబుఱ్ఱది ఖాళియగునా?**
**తల బుఱ్ఱది ఖాళి గాక ఇల సుకృతంబు నింపనగున?**

ఈనాటి మానవునియొక్క తల కించిత్తు ఒక చీమ పోవటానికికూడా స్థలము లేదు. అంతనిండా నిండుకొని ఉంటున్నాది. ఇండియాలో కూర్చుంటాడు. తెల్లవారి లేస్తూనే పేపరు చదివి అమెరికా ఇట్లా జపాను ఇట్లా, జర్మనీ ఇట్లా ఇటలీ ఇట్లా అని న్యూసులు తెచ్చి తలలో చేర్చుకుంటాడు. ఈ అనవసరమైన న్యూస్ తలలో చేర్చుకోటం వలన తల ఒక న్యూసెన్సుగా మారిపోతున్నాది. అవసరమైన దానిని అక్కడ చేర్చుకోటం లేదు. wisdom అనేది హృదయమునుండి వచ్చేది.

sri sathyasai vachanamrutam

**ఆత్మ సాక్షీభూతము**

తల కేవలము responsibility మాత్రమే. హృదయము right. ఈ right పైన ఎంత వరకునైనా చేయవచ్చును. ఆ right స్వభావము, స్వశక్తి, ఆ స్వభావము మనము అభివృద్ధిపరుచుకుంటే ఏ దేశము పోయినాసరే దేశకాల పరిస్థితి ప్రభావమునకు ఏమాత్రము గురికాదు. రెండింటికి comparision ఏమంటే Head పోలరాయడ్ పిక్చర్. Heart negative. నెగిటివ్ ఉంటే మనము ఎన్నికాపీలైనా తీసుకోవచ్చు. ఈ పోలరాయిడ్‌లో ఒక పిక్చరు మాత్రమే వస్తుంది. ఇది ఇంత నేరో ఇది ఇంత బ్రాడ్. కనుకనే మానవుడు కేవలము హృదయమునకు సంబంధించిన వాడే గాని తలకు సంబంధించినవాడుకాదు. హృదయమునుండి తలకు పోయి చేరాలి. అదే కర్మ. దేహముతో చేసేది. హృదయముతో చేసేది విచారణ. ఇది ఎలాంటి విచారణ. Discrimination knowledge. ఇంక ఆత్మసాక్షీభూతము. ఇది ఎప్పుడు కూడను ఉంటుంది. ఏ ఒక్క దానికి ఏమాత్రము లొంగదు.

ఆత్మ అంటే ఒక్కతూరి విచారణ చేసుకుంటే కన్ను చూస్తున్నది. చూసేది కాదు కన్ను. ఆత్మద్వారా చూస్తున్నది. లేకపోతే చచ్చిన వానికి కూడా కన్నులున్నాయి వాడు చూస్తాడా? అక్కడ చెవులుంటున్నాయి వింటున్నాడు. కాబట్టి ఈ ఆత్మఉండినప్పుడే చెవులద్వారా వినగలుగుతున్నాడు, కన్నుద్వారా చూడ గలుగుతున్నాడు. నోటిద్వారా మాట్లాడగలుగుతున్నాడు. చూడటానికి శక్తినిచ్చేది ఆత్మ. వినటానికి శక్తినిచ్చేది ఆత్మ. అదంతా సప్లై చేస్తుంటాది. తాను సాక్షీభూతముగా ఉంటుంది. ఒక చిన్న ఉదాహరణము. నేను ఇక్కడ మాట్లాడుతున్నాను. కానీ అక్కడ కొన్ని స్పీకర్సు అంతా ఉన్నాయి. కరెంటు అక్కడకు రాలేదు. కరెంటు మాటలను అందించింది. కరెంటు ఎక్కడచూసినా ఉంటుండాది. ఇక్కడనుండి అక్కడకు నీవై నీవు మార్చుకుంటున్నావు. వైర్సు ద్వారా తీసుకుపోతున్నావు. చూడండి ఇదంతా వైరు వేశారు. ఇక్కడ మాత్రమే లైటు ఉంది అక్కడ లైటు ఉంది మధ్యలో లైటు లేదే. లైటు లేదు కాబట్టి కరెంటు లేదా ఉంది. అక్కడా ఉంది. అక్కడ కట్ చేసి బల్బు పెడితే వెలుగుతుంది. అదేవిధముగా సర్వత్ర ఉంటున్నది ఆత్మ. అక్కడ మన మనస్సును కనెక్షన్ చేయాలి. అప్పుడు ప్రకాశిస్తుంది.

ఇంకొక ఉదాహరణ తీసుకుందాము. వైరు వేస్తున్నారు. వైరులోపల కరెంటు ఉంది.

srisathyasaivachanamrutam

వైరు లోపల ఇంకొక వైరు ఉంది. లోపల కాపర్ వైరు ఉంది. బయట వున్న వైరు ప్లాస్టిక్ వైరు, ఆ కరెంటు ఈ ప్లాస్టిక్ దానిపైన లెదర్ దానిపైనా వస్తున్నదా రాదు. కాపర్ వైరు ద్వారా ప్రసరిస్తున్నది. కాబట్టి మనదేహము ఒక వైరు. కాపర్ వైరు లోపల విల్ పవర్ అనే కరెంటు వస్తున్నది. బయట ఉన్న లెదర్ వైర్‌కి లెదర్ వైరుకి కనెక్షన్ ఇస్తే లైటురాదు. కాపర్ వైరుకి కాపర్ వైరుకి కనెక్షన్ ఇస్తే లైటు వస్తుంది. కాబట్టి మైండ్, మైండ్ రెండూ కలిసినప్పుడే అక్కడ కరెంటు చేరుతుంది. కేవలము పై వైరులు కలుస్తే మీరు ఒకరిదగ్గర ఒకరు కూర్చున్నారు ప్రయోజనము ఏమిటి? మైండ్ మైండ్ కలిసినపుడు ఎంత దూరములో ఉంటున్నా ఒకటిగానే ఉంటుంది. ఇలాంటి మైండ్‌కు ఇంత శక్తి ఉన్నప్పుడు దీనిని chemical and bilogical matter combination అని చెప్పటానికి వీలులేదే. ఇంతశక్తి ఉండిన మైండ్ ఎంత దివ్యత్వముతో కూడినది. కనుక మైండ్ అనేది సైన్సుతో పోల్చుకోకూడదు. బాడీని సైన్సుతో పోల్చుకోండి. ఈ మైండ్ ఒక బిజినెస్ సెంటరు. సర్వవిధములైన సంబంధములు మైండ్ ద్వారానే వస్తుంటాయి. మనస్సును స్వాధీనముగా పెట్టుకున్నవారు ఎటువంటి బిజినెస్ లోనైనా విజయమును సాధిస్తాడు. ఆ మైండ్ లోపల దైవవిశ్వాసమును పెంచుకోవాలి. ఆ విశ్వాసము ఉండిన నీ వ్యాపారములో సర్వవిధముల విజయమును సాధిస్తావు.

విద్యార్థులారా! మీరు ఈ మేనేజ్‌మెంటు అనే దాంట్లో ఏదో అనవసరమైనవి చదువుతున్నారు. ఇదంతా కేవలము ఒక విధమైన technical దీనిలో పోతున్నారు గానీ హృదయ సంబంధమైన లోతుకు మీరు దిగటం లేదు. ఈనాడు ప్రపంచము కూడను ఈ technical levelలో వారు పరిశోధనలు ఆశిస్తున్నారే గానీ ఆధ్యాత్మిక levelలో వారు ఏమి ఆశించరు. కానీ ఈ వ్యాపారములో మీరు ఉండినా ఉండకపోయినా మీ హృదయమనేది ఈ స్పిరిట్యువల్‌కి మీరు వేదికగా మార్చుకోండి. హృదయము లోపల దివ్యమైన విశ్వాసమును మీరు పెంచుకుంటే ఎక్కడకు పోయినప్పటికి, ఏ వ్యాపారములో మీరు చేరినప్పటికిని ఆ దివ్యమైన భావములతో విజయం పొందుతారు. ఉద్యోగము చిక్కుతుందో చిక్కదో అని భయపడనక్కరలేదు. జీతము ఇస్తారో ఇవ్వరో అని భయపడనక్కరలేదు. పర్మనెంటా, టెంపరరీ నా అని భయపడనక్కరలేదు.

srisathyasaivachanamrutam

ఈ భయమునకు మూలకారణము దైవ విశ్వాసము లేకపోవటమే. దైవ విశ్వాసముతో మీరు ఏ బిజినెస్‌లోనైనా ప్రవేశించండి. అయితే ప్రారంభములో కొంత కష్టము నష్టము జరుగుతుంది. నష్టము కష్టము కలగకుండా సుఖము సంతోషము పొందలేము. సుఖము నుండి మనకు సుఖము రాదు. కష్టము నుండి సుఖము వస్తుంది. 24 గంటలు air conditionలో కూర్చుంటే air condition విలువ మనకు తెలియదు. రెండు గంటలు ఎండలో తిరిగి ఒక్కతూరి air conditionలో ఉంటే ఎంతో హాయిగా ఉంటుంది. అప్పుడు దాని విలువ మనకు తెలుస్తుంది. కనుక కష్టములు అనుభవించిన తరువాత మేనేజ్‌మెంటు సరిగా చేయగలము. కష్టాలు ఉంటేనే మేనేజ్ చేయటానికి వీలవుతుంది. కష్టాలు లేకపోతే దేనిని మేనేజ్ చేయలేడు. ఈ మేనేజ్ అనే పదమునకు కరెక్ట్ అర్థము కూడ అదే. సుఖము దుఃఖము, కష్టము, నష్టము, లాభము నష్టము మేనేజ్ చెయ్యాలి. దీనివలనే ఈ మేనేజ్ అనే పదము వచ్చింది. Adjustment చేసుకోవాలి. Understand చేసుకోవాలి. ఇదంతా నా మంచికోసమే ఏది జరిగినా మంచికోసమే అనుకోవాలి. ఆ మంచితనము ఎంతో సహాయము చేస్తుంది.

**నిజాయితీగా ఉండండి**

Sir C.V. Raman ఉండేవాడు. సైంటిస్టు. I.I.T. Director గా ఉండేవాడు. అతను చాలా strict. ఆయన చాలా బాగా ఉండేవారు. నేను భగవంతం ఇంటిలో ఉండేవాడిని. ఆయన తరువాత డైరెక్టర్ అయ్యారు. నేను ఒక నెల అక్కడ ఉండినాను. అక్కడ పిల్లల నందరిని ఉద్యోగాల కోసమని పిలిచారు. పాపం ఒక్కొక్క పిల్లవానికి చెమటలు కారిపోతున్నాయి. వణుకుతున్నారు. ఎందుకంటే పెద్దపెద్ద వారంతా ఉన్నారు అక్కడ. సింహాలు మాదిరి ఉంటున్నారు. వీరు మేకపిల్ల మాదిరి పోతే ఎక్కడ మింగేస్తారోనని భయము. వరండాలో కూర్చున్నాను. చూస్తున్నాను. అందరు లైన్‌గా పోవటం, భయపడుతున్నారే పాపం. ఉద్యోగం కావాలని ఆశ. ఇంటర్వ్యూలో భయం. ఇంత భయపడితేనేగాని ఉద్యోగం చిక్కటం లేదు. కొంతమంది చిక్కముఖం వేసుకుపోతున్నారు. Blood లేదు ముఖములోపల. అంతా నిరాశ నిస్పృహలతో వెళ్లిపోతున్నారు. ఒక poor boy ఉన్నాడు. కష్టపడి యం.ఎస్.సి. పాస్ చేశాడు.

వాని డ్రస్ చూస్తే పాపం ఇదిగా ఉంటున్నాది. వాడు పోయాడు. పోయేముందుగానే నేను చెప్పాను. బాగా చేయి ధైర్యంగా పొమ్మని చెప్పాను. వెళ్ళాడు. అక్కడికి పోయేటప్పటికి అంతా అదురు పుట్టింది పాపం. అందరిని చూశాడు. సైంటిస్టు ముఖాల లోపల రక్తము ఉండదు. ఎందుకంటే దివ్యత్వమనే ఆధ్యాత్మిక రసము అక్కడ ఉండదు. అంతా మెటీరియల్ లైఫ్ అయిపోతుంటుంది పాపం. డార్క్ ల్యాబ్‌లో కూర్చుంటారు. వాళ్లకు అదే ప్రపంచము. మరియే ప్రపంచము వారికి తెలియదు. పరిశోధనలు చేస్తారు గాని పరిశీలన చెయ్యరు.

వారందరిని చూసేటప్పటికి భయపడిపోయాడు పాపం. వారికి ప్రేమ దయ తక్కువ. Cruel mind ఎక్కువ. మన ప్రొఫెసర్సు కాదు. generalగా చెబుతున్నాను. వీళ్ళు త్యాగాలు చేసుకొని మన దగ్గరకు వచ్చిన వాళ్ళు. వీరికి ఆ భక్తి విశ్వాసము ఉంది పాపం. శ్రీ సి.వి. రామన్ చెప్పాడు. no no useless go అన్నాడు. సరే వాడు భయపడుతూ వచ్చేశాడు. క్రింద ఒక క్లర్క్ ఉన్నాడు. వాడు ఈ వచ్చే పోయే ఛార్జీలు ఇస్తాడు ఇంటర్వ్యూకి వచ్చిన వారికి. లాడ్జింగు బోర్డింగు ఏమీ లేదు. పాపం తీసుకున్నాడు ఆనోటు. వెళ్ళాడు. కొంచెం దూరంపోయి చూసుకున్నాడు. చాలా తక్కువ. అందులోపల రెండు రూపాయలు ఎక్కువ వచ్చింది. నాకు తెలుసు. ఆ పిల్లవానిని అక్కడే ఉండమన్నాను. నీకు ఎంతఖర్చైంది అన్నాను. ఎనిమిది రూపాయలైంది అన్నాడు. నీకు ఎంత ఇచ్చారన్నాను. పది రూపాయలు ఇచ్చారన్నాడు. రెండు రూపాయలు ఎక్కువ వచ్చింది. అది వాళ్లకు ఇచ్చేసెయ్యి అన్నాను. అవునవును చాలా మంచిది నేను తప్పక ఇస్తానని ఒక స్తంభము ప్రక్కన నిల్చుకొని ఉన్నాడు. ఇంటర్వ్యూలంతా అయింది. టీకో, కాఫీకో క్రిందకు దిగినారు. సి.వి. రామన్ ముందుగా వచ్చాడు. టర్బన్‌కట్టి మంచిగా ఉండేవాడు. ఇంటర్వ్యూలో మాట్లాడి తల అంతాభారమయింది అతనికి. దిగుతూనే ఈ పిల్లవానిని చూశాడు. Why are you staying here. get out అన్నాడు. సార్ నాకు రెండు రూపాయలు ఎక్కువ ఇచ్చారు ఛార్జీలు అన్నాడు. తక్షణమే అతని మనసు మారింది. వీపుపైన కొట్టాడు. ఎక్కడనుండి వచ్చావు. ఛార్జి ఎంతైంది అన్నాడు. టుంకూరు నుండి వచ్చాను. పోవటానికి నాలుగు రూపాయలు రావటానికి నాలుగు రూపాయలు ఎనిమిదిరూపాయలైంది నాకు. పదిరూపాయలు ఇచ్చారు అన్నాడు. ఈ సత్యమును అతడు గుర్తించి రేపు ఉద్యోగము ఇస్తాను వచ్చేయమన్నాడు.

srisathyasaivachanamrutam

సత్యమునకు మొదట్లో ట్రబుల్ ఉంటుంది. ఫాలో చేస్తే అదే వెదుక్కొని వస్తుంది విజయము. కనుక మేనేజ్‌మెంటు పోయే విద్యార్థులు సత్యమార్గములో ఆ సత్యము కూడను దైవవిశ్వాసములో ప్రవేశిస్తే ఎన్ని ట్రబుల్స్ ఉన్నాగాని, ఏ లేబరర్సు అంతా వచ్చి కొట్టనీ ఆ దెబ్బలు నీకు తగలవు. అంత ట్రబుల్‌లో మీరు పోవాలి. ఆ దైవ విశ్వాసము ఉండినప్పుడే మీరు దీనినంతా కూడను ఎదుర్కొని సాధించటానికి వీలవుతుంది. ఆ దైవవిశ్వాసము లేకపోతే రేపటి దినము స్ట్రైక్ అంటే వీడు లీవ్ పెట్టి వెళ్ళిపోతాడు. అంత బెదురుపోతూ ఉండకూడదు. నాలో ఎట్టి దోషము లేదు. కాబట్టి నేను ఆఫీసుకు పోతాను. కొట్టినా దెబ్బలు తింటాను. నాలో దోషము లేనప్పుడు నేను వెళతాను ఆఫీసుకు. తప్పుచేసినా వానితో నేను ఎందుకు ఉండాలి. వారు తప్పుచేసి, స్ట్రైక్ చేస్తున్నారు. నేను తప్పుచేయలేదు. ఈ విధంగా ఉంటే విలువ అధికమైపోతుంది.

మీకు అవసరమైనవి తీసుకోండి. అన్నీ సూర్యశక్తినుండి వస్తుంది. ఆ సూర్యరశ్మి నేత్రములలో ఉంటున్నది. ఈ విధముగా మనకు దేహానికి భావ్యమైన దానిని మనము కంపేర్ చేసుకుంటూరావాలి. సూర్యునిలో ఉండే పవర్ ఇంత అంత అని ఎవరు నిర్ణయించలేరు. దీనిని క్రమక్రమేణా జపనీస్ కనిపెడుతూ వచ్చారు. క్రోడీకరించుకొని అనేక వస్తువులు సృష్టిస్తున్నారు.

**(తేది. 13-08-1989న భగవాన్ శ్రీ సత్యసాయిబాబావారి దివ్యోపన్యాసము)**

sri sathyasai vachanamrutam